అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 01 అక్టోబర్ 2023 పేజీలు : 04

మద్యం అమ్మకాలపై ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్న జగన్

- నారా బ్రాహ్మణీ పిలుపు మేరకు వాహనాలు, ద్విచక్రవాహనాలు, డ్రమ్‌తో మోత మెగించిన పిజేఆర్

వాహనాలు, ద్విచక్రవాహనాలు, డ్రమ్‌తో మోత మెగిస్తున్న దృశ్యం, ఎన్టీఆర్ విగ్రహం ముందు శంఖం పూరిస్తున్న పెరుమాళ్ళ, విలేఖరులతో మాట్లాడుతున్న పెరుమాళ్ళ

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మద్యపాన నిషేదం అంటూ హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన జన్మోహన్‌రెడ్డి ఆదిశగా చర్యలు చేపట్టకుండా మద్యం అమ్మకాలపైనే తన ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ నారా బ్రాహ్మణి పిలుపు మేరకు మోత మోగిద్దాం పేరుతో శనివారం రాత్రి మండల పరిదిలోని గజరాంపల్లి నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకూ పెరుమాళ్ళ జీవానందరెడ్డి పార్టీ శ్రేణులు, అభిమానులు వాహనాలు, ద్విచక్రవాహనాలు, డ్రమ్‌తో సైరెన్ మోత మెగించటంతో పామిడి పట్టణం దద్దరిల్లింది. ఈమేరకు పెరుమాళ్ళ జీవానందరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ 45 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో నీతికి నిజాయి తికీ నిలువెత్తు రూపమైన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమమే ఊపిరిగా బతికారని అలాంటి మహానేతను చెయ్యని నేరానికి పాలకులు కక్షపూరిత అరెస్టు చేసి జైలుకు పంపటం ద్వార ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్ మాఫియా బందాలు అధికం అయ్యాయని మద్యపాన నిషేదం అంటూ హామి గుప్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యపానాన్ని నిషేదించకుండా ఇసుక, లిక్కర్ మాఫియాను పెంచిపోషిస్తుండటం దుర్మార్గం అన్నారు. మద్యపాన నిషేదం చేసే దమ్ము జగన్మోహన్‌రెడ్డికి ఉందా.. అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకులు తమ తప్పును తెలుసుకుని చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అంతకుముందు అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి చంద్రబాబునాయుడుకు అండగా మేమున్నామంటూ.. సైకో పోవాలి.. సైకిల్ రావాలని శంఖం పూరించారు. టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొనా న్నరు.

రాష్ట్ర హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

అనంతపురం క్రైం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టరు జస్టిస్ కె.మన్మధరావును జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి జడ్జికి స్వాగతం పలికారు.

కౌన్సిల్ మీట్‌కు టిడిపి నిరసన సెగ

- నల్ల చొక్కాలతో టిడిపి సభ్యులు - కౌన్సిల్‌మీట్ రసాభాస - ప్లకార్డులు చించేసిన వైసిపి సభ్యులు

ప్లకార్డులతో టిడిపి సభ్యుల నిరసన దృశ్యం

హిందూపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసా స్వామ్యాన్ని రక్షించాలని ప్లకార్డులు చేతపట్టుకుని నల్ల చొక్కాలు ధరించి మున్సిపల్ కౌన్సిల్ మీట్‌కు టిడిపి కౌన్సిలర్లు శనివారం హాజరు కావడం దుమారానికి దారి తీసింది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ ఆందోళనలు చేస్తున్న క్రమంలో హిందూపురం కౌన్సిల్ సమావేశానికి నిరసన సెగ తాకింది. కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ నేతృత్వంలో ప్రారంభమైంది. విపక్షనేత రమేష్‌కుమార్, టిడిపి కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, తదితరులు సమావేశంలో లేచి నిలబడి రా ష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా ఉలికి పడిన అధికార వైసిపి కౌన్సిలర్లు వెంటనే తేరుకుని వాగ్వాదానికి దిగారు. టిడిపి సభ్యులు చైర్‌పర్సన్ వద్దకు చేరుకుని సమావేశాన్ని అడ్డుకుని నినాదాలు చేయడంతో వైసిపి కౌన్సిలర్లు ప్ల కార్డులను లాక్కుని చించి వేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్చించాల్సిన కౌన్సిల్ సమావేశంలో టిడిపి రాజకీయం చేయడం ఏంటని వైసిపి సభ్యులు ఆగ్రహం వ్య క్తం చేశారు. ఇదే సమయంలో కొందరు వైసిపి నాయకులు కూడా కౌన్సిల్ హాల్‌లోకి వచ్చి హంగామా చేస్తున్నారని టిడిపి కౌన్సిలర్లు తప్పుబట్టారు. ఇది అధికారిక కౌన్సిల్ సమావేశమా లేక వైసిపి కార్యాలయమా అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గందరగోళ పరిస్థితి నెలకొనడంతో పోలీసులు లోపలికి రాగానే కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తూ టిడిపి సభ్యులు బయటకు వచ్చారు. అనంతరం ఆవరణలో వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఎన్నికల మేనిఫెస్టోను మాయం చేసిన ఘనుడు చంద్రబాబు

- పార్టీ పటిష్టతకై క్లస్టర్ కమిటీ లేర్పాటు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఎమ్మెల్యే అనంతను సత్కరిస్తున్న ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే ఆన్‌లైన్ నుంచి మేనిఫెస్టోను మాయం చేసిన ఘనుడు చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. వైసీపీ పటిష్టతలో భాగగా నూతనంగా సి-2 క్లస్టర్ అధ్యక్షులుగా నియమితులైన నవోదయ కాలనీ ఓబిరెడ్డి శనివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. ప్రతి గడపకు అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కూడా ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో అనంతపురం నగరంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో రూ.800 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టం జరిగిందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలు, కార్యకర్తలపై ఉందన్నారు. సి-2 క్లస్టర్ అధ్యక్షులుగా ఎంపికైన ఓబిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి తన ఎంపికకు సహకరించిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయబోనన్నారు. వైసీపీ పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికల్లో మరోమారు అనంతపురం నగరంలో వైసీపీ జెండా ఎగిరేలా కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, లీలావతి, సాకే చంద్ర, కమల్‌భూషణ్, నరసింహులు, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతకుంట మధు, మాజీ కార్పోరేటర్ పోతులయ్య, వైసీపీ నాయకులు నాగార్జునరెడ్డి, నారాయణరెడ్డి, బెస్త తిరుపాల్, దివాన్జి, నాగేంద్ర, దాసరి గోవిందు, సంపంగి రాయుడు, సతీష్, వెంకటరెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్‌నాయక్, హుస్సేన్, శ్రీనివాసులు, మురళీ, సాయి, మస్తాన్, తోపాటు పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాంపౌండ్‌లో వున్న ఈవిఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి శనివారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ గాయత్రీదేవి, ఆర్డీఒ మధుసూదన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏవైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి) ఆఫ్ ఈవిఎంలో భాగంగా బెల్ కంపెనీ నుండి వచ్చిన ఇద్దరు ఇంజనీర్లు ఈవిఎంలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో ఆయా ఈవిఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవిఎం యంత్రాలతో పాటు గదుల్లో వున్న వివిప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తూ సామాగ్రిని, భద్రత చర్యలను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శాము ల్, వైసిపి నాయకులు శ్రీనివాసులు, బిజెపి నాయకులు ఈశ్వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు షేక్‌ఇమామ్‌వలీ, తదితరులు పాల్గొన్నారు.

ఈవిఎంలు భద్రపరిచిన గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీఒ

దోచుకోవడం.. దాచుకోవడమే జగన్ లక్ష్యం

- మద్యాన్ని అక్రమ మార్గంలో వ్యాపారం చేస్తున్నారు - తెలుగుదేశంకు సంక్షేభాలు.. పోరాటాలు కొత్తేమి కాదు..
- ఇచ్చిన హామీలను వ్యాపారంగా మార్చుకోగలిగిన ఏకైక వ్యక్తి సైకో జగన్
- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

రిలే నిరాహార దీక్షలో కందికుంట వెంకట ప్రసాద్, తదితరులు

కదిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దోచుకోవడం.. దాచుకోవడమే లక్ష్యంగా ఉన్నాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించార. చంద్రబాబు అక్రమ అరెస్టలను ఖండిస్తూ శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 21వ రోజు తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కందికుంటతోపాటు మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్రా కుల సంఘంశాలివాహన సంఘం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కందికుంట మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పట్ర శాలివాహన సంఘం నాయకులు సంఘీభావం తెలపడం అభినందనీయమైన విషయం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక్షస మనస్తత్వం కలిగిన వారని, ఎటువంటి తప్పులు చేయకపోయినా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. సామాన్య ప్రజానీకం చంద్రబాబు అవినీతి చేశ్శారా అని డిగితే 90 శాతం మంది లేదని, కక్షసాధింపు చర్యల్లో భాగంగానే అరెస్టు చేశారని తెలుపుకున్నప్పటికీ వైకాపా సర్కారులో మాత్రం ఏ మాత్రం చలనం లేదని దుయ్యబట్టారు. వైసీపీ వారు మీడియా ముందు మాట్లాడుతున్నారే కానీ అంతర్గతంగాచంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తున్నారని త ఎలిపారు. జగన్‌కు ఉన్న డబ్బు పిచ్చి మరొక్కరికి ఉండదన్నారు. తండ్రి అధజకారాన్ని అడ్డం పెట్టుకుని భారతదేశ రాజకీయ చరిత్రలో అత్యంత అవినీతికి పాల్పీడిన వ్యక్త ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అనాఁ్ర. సొంత బాబాయిని హత్య చేసిన నింధితులను కాపాడుకోవడంలో ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపొఁ లేదన్నారు. ప్రజలందరూ డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారన్న భ్రమలో జగన్ ఉన్నారని, వచ్చే రోజుల్లో గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను వ్యాపారంగా మార్చుకోగలిగిన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. మద్యపానం నిశేదం చేస్తామని ప్రగల్భాలు పలికిన పెద్ద మనిషి ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. మద్యపానం ప్రధాన ఆధాయ వనరుగా జగన్‌మోహన్‌రెడ్డికి వ్యక్తిగత ఆదాయంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మద్యాన్ని అక్రమ మార్గాల్లో వ్యాపారం చేస్తూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి చేసే మోసాలను ప్రజల్లో తిరిగి చంద్రబాబు వాస్తవాలను తెలుపుతుంటే భయపడి అక్రమ కేసులను బనాయించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి సంక్షోభాలు, పోరాటాలు కొత్తేమి కాదని, మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు అని అక్రమ కేసులు నిలబడవని వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోరాటాలు ఉద్యోమాలు చేస్తామని, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్రప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని రాష్ట్ర జనాభాలో 50 శాతం పైబడి బిసిలు ఉన్నారని జగన్‌మోహన్‌రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వం మళ్లీ కొత్తనాటకానికి తెరలేపారని, జగన్ ఎందుకు ఈ రాష్ట్రానికి అవసరం అనే కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్నారని అధికార పార్టీ నాయకులను గట్టిగా నిలదీయాలని పిలుపునిచ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ ఆస్తులను కొల్లగొట్టిన జగన్ ఈ రాష్ట్రానికి అవసరమా అక్రమ మద్యం వ్యాపారం, ఇసుక, మట్టిమాఫియా తదితర విషయాలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ఉద్యోగుల జీవితాలో జగన్‌మోహన్‌రెడ్డి చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని బడాయి కూతలు కూసిన జగన్ ఎందుకు ఆ హామీని విస్మరించారని సూటిగా ప్రశ్నించారు. ఏడు సార్లు కరెంటుచార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యావసర ధరలు అమాంతంగా పెంచారని, పెట్రోల్ డీజిల్‌ధరలు పెంచేసిన జగన్ ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదప్రజల కోసం చంద్రబాబు తపించారని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా 2.13 లక్షల మంది యువతకు నైపుణ్యత తర్ఫీదు అందించారని తెలిపారు వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గంజాయిని విరివిగా సరఫరా చేస్తూ యువత జీవితాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించిన హామీలను ఎందుకు విస్మరించారో ప్రజలుకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను వైకాపా సర్కార్, నిండా ముంచేసిందని, ముస్లింలను కార్పోరేషన్ ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటే వైకాపా మాత్రం గత ప్రభుత్వ పథకాలను తొలగించిందని తెలిపారు. మళ్లీ మోసం చేయడానికి జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని, ఆ మోసాలను గుర్తించుకుని బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల్లో వైకాపాకు ఉన్న వ్యతిరేకతను జీర్ణించుకోలేక చంద్రబాబును

మిగతా 3లో...

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

గంజాయి విక్రేతల అరెస్టు

- 21 కిలోల గంజాయి, 18 సెల్‌ఫోన్లు, 2 ఆటోలు, 3 ద్విచక్రవాహనాలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్

పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

అనంతపురం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం ఒకటో పట్టణ, నాలుగో పట్టణ పోలీసులు వేర్వేరుగా 18 మంది గంజాయి సరఫరాదారులు, విక్రేతల ముఠాలను అరెస్టు చేశారు. వీరి నుంచి మొత్తం 21 కిలోల గంజాయి, 18 సెల్‌ఫోన్లు, 2 ఆటోలు, 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ముఠాలలో సరఫరాదారులు, విక్రేతలు ఉన్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం నుంచి అతి తక్కువ దరకు కొనుగోలు చేసి అక్కడి నుంచి అనంతపురం మీదుగా అక్రమంగా తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇంకా కొంత మందిని అరెస్టు చేయాల్సి ఉంది. శనివారం జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ముఠాలో జాఫర్ ఖాన్ ముఖ్యుడు. షబ్బీర్, నజీర్‌లు కలిసి చింతపల్లి, గొల్లప్రోలు ప్రాంతాలలో అరున్, కొంత మంది దగ్గర నుంచి కిలో గంజాయి 4 నుంచి 5 వేల రూపాయల ప్రకారం సేకరించి అక్రమంగా అనంతపురానికి తీసుకొస్తారు. ఇదే గంజాయిని కిలో 15 వేల ప్రకారం నవీన్, సత్యనారాయణ, లోకేష్, జావెద్, నక్కా నవీన్, షేక్షావలీలకు విక్రయిస్తారు. వీరు పొట్లాలుగా మార్చుకుని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు ప్రాంతాలలో అమ్ముతున్నట్టు విచారణలో తేలింది. స్తానికు చెరువుకట్ట సుంకులమ్మ దేవాలయం వద్ద ఈ ముఠాను అనంతపురం 1 టౌన్ సిఐ రెడ్డప్ప టెక్నికల్ ఎస్ఐ సుధాకర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేసిన వారిలో అనంతపురం నగరానికి చెందిన చెందిన పవన్‌కుమార్, లోక్‌నాథ్, గాండ్ల భరత్‌కుమార్, సయ్యద్ ఖాజా హుసేన్, సాకే తిమోతి, బోయ వంశీకృష్ణ, గాజుల దిలీప్, చిన్నపరెడ్డి గారి హేమ సాయిరెడ్డి, రెప్పల హజీజ్‌లు ఉన్నారు. వీరి నుంచి సుమారు 10 కేజీల గంజాయి 9 సెల్‌ఫోన్లు, రెండు ఆటోలు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురంలోని రాణినగర్‌లో నివాసం ఉంటున్న జాఫర్ అనకాపల్లి దగ్గర గల పాడేరు, కొక్కిరపల్లి గ్రామంలో అరుణ్, అంకిత్‌ల నుంచి గంజాయిని కొనుగోలు చేసి సదరు గంజాయిని అనంతపురం టౌన్ తపోవనం నందు ఉంటున్న ప వన్‌కుమార్, సోమనాథ్‌నగర్‌లో ఉంటున్న లోక్‌నాథ్‌నాయుడులకు కిలో 6000 రూపాయలకు అమ్ముతుంటారు. వారిద్దరూ కలిసి ఇదే గంజాయిని అనంతపురంలో ఉంటున్న గాండ్ల భరత్ కుమార్, ఖాజాహుసేన్, సాకే తిమోతి, బోయ వంశీకృష్ణ, గాజుల దిలీప్, చిన్నప్పరెడ్డి, హేమసాయిరెడ్డి, రెప్పల హజీజ్‌లకు కేజీ 10 వేల రూపాయలకు అమ్ముతుంటారు. అనంతపురంలోని తపోవనం సర్కిల్‌లో నాలుగో పట్టణ సిఐ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

మట్టిలో మాణిక్యం పుట్టపర్తి శ్రీకాంత్...

- ఆల్ ఇండియా సిఎంఎ టాపర్
- అభినందించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

శ్రీకాంత్

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఓదినసరి కూలీ కుటుంబంలో మట్టిలో మాణిక్యమై.. చదువులో ఆణుముత్యమై మెరిసింది. అంకురిత దీక్షతో విద్యనభ్యశించి ఆలిండియా మొదటి ర్యాంకు ఘనత సాధించడం జరిగింది. ప్రతిభకు కాదేదీ అనర్హం అని చాటి చెప్పి అందరికీ ఆదర్శంగా నిలిచిన యధార్థ గాథ ఇది. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏటి గట్టున కు గ్రామం కోవెలగుట్టపల్లి, ఆ గ్రామంలో కేశవ, నాగేంద్రమ్మ దంపతులు దినసరి కూలీలు వారికి ఇద్దరుకుమారులు. పెద్దకుమారుడు మండ్లి శ్రీకాంత్ (సిఎంఎ) కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌లో ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచాడు. శ్రీకాంత్ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ, తన కుటుంబ వ్యక్తిగత విద్య అభ్యసన పూర్వాపరాలు ఈ విధంగా వివరించాడు. తన స్వగ్రామం కోవెలగుట్టపల్లిలో 5వ తరగతి వరకు, ప్రభుత్వ పాఠశాలలోనే చదవడం జరిగింది. 6వ తరగతి రోజు 5 కిలోమీటర్లు నడుచుకుంటూ సమీపంలోని ఎనుములపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యను అభ్యశించాడు. ఇంటర్ విద్యను జగరాజుపల్లిలోని మంగళకర కళాశాలలో పూర్తి చేయడం జరిగింది. డిగ్రీ విద్యను అనంతపూర్‌లోని కళాశాలలో పూర్తి చేశాడు. ఆ తరువాత సిఎ కానీ , సిఎంఎ కానీ చదవాలని హైదరాబాద్ వెళ్ళడం జరిగింది. తనకు ఆర్థిక పరిస్థితులు సహకరించక అంతస్థోమత లేక నిరాశనిస్పృహలకు గురికావడం జరిగిందని, ఎలాగైన తన లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదల, అంతకంతకు పెరిగింది. ఆన్‌లైన్ ద్వారా సిఎంఎ చదువును ప్రారంభించినట్లు తెలిపారు. తన పేదరికం, కుటుంబ పరిస్థితులు వెన్నాడుతున్నా మొక్కవోని దీక్షతో ఆన్‌లైన్ క్లాసుల ద్వారా చదువుకొనసాగించాడు. తుదకు తను ఊహించని విధంగా ఆల్ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. భగవాన్ సత్యసాయి బాబా ను పుట్టపర్తిలో దొరికిన ఉపాధిని నమ్ముకొని కూలీనాలీ చేసుకొని తమ ఇద్దరు పిల్లలను చదివించడంలో తల్లిదండ్రులు చూపుతున్న చొరవ పట్ల శ్రీకాంత్ చలించిపోయాడు. ఎంతో పట్టుదలతో చదవాలని భావించి తన కుటుంబానికి తానే ఒక గమ్యాన్ని చూపాలని సంకల్పించుకొని తానే ఊహించని విధంగా ఆల్ఇండియాటాపర్‌గా నిలవడంతో ఈ ప్రాంత ప్రజలు, ప్రముఖల మన్ననలు పొందాడు. తనకు దాతలు, లేదా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే మరిన్ని ఉన్నత చదువులు చదువుతానని అభ్యర్థిస్తున్నాడు శ్రీకాంత్.

శ్రీకాంత్‌కు ఎమ్మెల్యే దుద్దుకుంట అభినందన

సిఎంఎలో ఆల్ఇండియామొదటి ర్యాంకు సాధించిన శ్రీకాంత్‌కు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. డబ్బుంటేనే చదువులు..స్థోమత ఉన్నవారికే కార్పోరేట్ కళాశాలలు అని భ్రమించే నేటి సమాజానికి ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదివే నిరుపేదల ప్రతిభకు అత్యున్నత ఆల్ఇండియా స్థాయి ఉత్తీర్ణత దాసోహం అనడంలో సందేహం లేదని శ్రీకాంత్ నిరూపించాడు. దేశంలోనే మరే రాష్ట్రంలో లేని విధంగా విద్యకోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషికి శ్రీకాంత్ స్వయంగా తాను అభినందించి తన వంతుగా ప్రభుత్వ పరంగా ఉన్నత చదవులు లేదా తన ముందున్న లక్ష్యానికి పేదరికం అడ్డు కాదని అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదిఏమైనా తన నియజోకవర్గంలోని ఒక కుగ్రామం కోవెలగుట్టపల్లి గ్రామంలో మట్టిలో మాణిక్యం శ్రీకాంత్ అని ఆయన అభివర్ణించారు.

పుట్టపర్తిలో మోత మోగించిన పల్లె

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 30, ప్రభా

02ATP30_02ATP30.qxd 30-09-2023 PM 10:37 Page 1

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-హిందూపురం వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక

కార్యక్రమంలో పాల్గొన్న దీపిక

చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిఎన్ దీపిక పేర్కొన్నారు. మండలంలోని వీరాపురం గ్రామ పంచాయతీ వద్ద శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామ సచివాలయం వాలంటీర్లు, ఆశావర్కర్లు, హెల్త్ కార్యదర్శులు ఆయా సచివాలయం పరిధిలోని ఇంటింటిని సందర్శించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించే ప్రదేశాల గురించి హెల్త్ కాంపులు నిర్వహణ గురించి ఆరోగ్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల బాగోగులు చూడలేదని కొనియాడారు. అనంతరం హెల్త్ క్లినిక్ వద్ద ఏర్పాటు చేసిన సెంటర్‌లో కంటి పరీక్షలు చేయించుకున్నారు. అలాగే అర్హులైన లబ్దిదారులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచు లక్ష్మీపతిరెడ్డి, ఎంపిటిసిలు రాఘవేందర్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, ఆదినారా యణ, సింగిల్‌విండో అధ్యక్షులు దివాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, టౌన్ ఎ బ్లాక్ కన్వీనర్ సిఎం సాదిక్, సిపిసి నాయకులు శివప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, షాకీర్, హరి, సూరి, టేకులోడు రామచంద్రరెడ్డి, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ నరేష్‌కృష్ణ, తదితర మండల అధికారులు, డాక్టర్లు, ఎఎన్ ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలయ్యే వరకు పోరాటం ఆగదు

- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

రిలే నిరాహార దీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేసి జైల్లో ఉంచినందుకు నిరసనగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని ఆర్‌జి.హళ్లి, బొమ్మాసనపల్లి, హనుమనపల్లి, కోడిపల్లి గ్రామాల్లో ఈ దీక్షలను చేపట్టారు. ఆర్‌జి హళ్లి నిరాహార దీక్ష, అనుమన దీక్ష శిభిరాల నుంచి గుండుమల మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు కావాలని ఒక్క మడకశిర నియోజకవర్గానికే సిఎం రిలీఫ్ ఫండ్‌ను 45 కోట్లు ఇచ్చిన ఘనతచంద్రబాబుదని, 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 14 ఏళ్లప్రతిపక్షనేతగా ఉన్న నాయకున్ని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా కేసులు బనాయించి జైల్లో కూర్చో బెట్టారని, చంద్రబాబును విడుదల చేసే వరకు ఈ పోరాటాలు ఆగవని గుండుమల తిప్పేస్వామి అన్నారు. ఈ కార్యక్రంలో అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి, మడకశిర తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఆశావహులు మల్లికార్జున, డా.కృష్ణమూర్తి, హనుమంతరాయతోపాటు కన్వీనర్ కుమారస్వామి, నాయకులు మల్లిక, సునీల్ రంగారెడ్డి, సర్పంచు నరసింహమూర్తి, తిప్పేస్వామి, వెంకటేష్, బసవరాజు, రమేష్, భూతరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివన్న, జడ్పిటిసి ఉమేష్, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం పాదయాత్ర

- సికెపల్లి నుంచి పెనుకొండ వరకు పాదయాత్ర

ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మ ంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి నుంచి పెనుకొండ శ్రీ బాబాయి స్వామి దర్గా వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన పాదయాత్ర శనివారం పెనుకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా బికె.పార్థసారధి సంఘీభావం తెలిపారు. అనంతరం బాబయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ నారాయణచౌదరి, రఘువీర చౌదరి, వెంకటగిరి పాళ్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీభగవాన్ సత్యసాయిబాబా 98వ జయంతిని పురస్కరించుకుని శనివారం చిలమత్తూరులో శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపిఆర్ జూనియర్ కళాశాలలో "ప్రకృతి యే ఉత్తమ గురువు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ఈ వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త శంకరనారాయణ, సమితి కన్వీనర్, సమితి విద్యా సమన్వయకర్త కర్త పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో ప్రయాణించి బహుమతులు పొందండి

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

డిపో పరిధిలోని ముదిగుబ్బ, రూరల్, పల్లె వెలుగు బస్సులలో ప్రయాణించి ఆకర్షణీయమైన బహుమతులు పొందవచ్చని డిపో మేనేజర్ ఈనాయత్తుల్లా తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సదరు సర్వీసులలో గిఫ్ట్ స్కీం అమలు చేయబడుతోందని, ప్రతి నెలా ఆఖరు రోజున ప్రయాణికుల సమక్షంలో లక్కీ డిప్ తీసి విజేతలపేర్లు ప్రకటించి వారికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. సురక్షిత ప్రయాణం కొరకు ఆర్‌టిసి బస్సులోనే ప్రయాణించి సంస్థ ఆదాయాన్ని పెంచడంలో దోహదపడాలన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతాం

- కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ ఉమర్ ఫరూక్

మాట్లాడుతున్న చైర్మన్

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతామని నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్ అన్నారు. శనివారం నగర పంచాయితీ సమావేశ భవనంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. నీటిని వదిలే సమయం పెంచాలని ఆయన కోరారు. కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ.. షఫాపారం నుంచి పట్టణానికి వచ్చే తాగునీటి పైప్‌లైన్ రోడ్డు విస్తరణలో తొలగించారన్నారు. ప్రస్తుతం రూ.70 లక్షలతో నూతన పైపులైన్ వేయడానికి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నీటిని విడుదల చేసే సమయం ఒక గంట అధికంగా వదిలే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. షిర్డిసాయి బాబా దేవాలయంలో రోడ్డు అధ్వానంగా ఉందని ప్రజలు నడవలేని స్థితిలో ఉందన్నారు. తక్షణం రోడ్డు మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలో పాత పైప్‌లైన్లు ఉండడం వల్ల తరచూ మరమ్మత్తులకు గురవుతున్నాయన్నారు. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు అందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పూల మార్కెట్‌కు వైఎస్ఆర్‌సిపి పూల మార్కెట్‌గా నామకరణం చేయాలని నాలుగో వార్డు కౌన్సిలర్ తయూబ్ కోరారు. పలు తీర్మాణాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, నందినిరెడ్డి, కౌన్సిలర్లు సద్దాం, శేషాద్రి, రామాంజినేయులు, భాస్కర్‌నాయక్, గిరి, కోఆప్షన్ సభ్యులు వెంకటరామిరెడ్డి న్యామత్, నగర పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

500 మందికి జగనన్న ఆరోగ్య సురక్ష

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల బృందం, హాజరైన ఎంపిపి, తహశీల్దారు

అగళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గత వారంలో అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డా.శివానంద ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందించడంతోపాటు దీర్ఘకాలిక రోగాలు ఉన్న వారికి టీటీలను అందజేశారు. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా అగళి ఉన్నత పాఠశాలలో మెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద 500 మందికి వైద్య సేవలు అందించడంతోపాటు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి రేణుకా కామరాజు, వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, తహశీల్దారు జమానుల్లా ఖాన్, ఎంపిడిఓ రవిప్రసాద్, డాక్టర్ గాయత్రి, కాశీ విశ్వనాథ్, సతీష్, స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హర్షకుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

రంగేపల్లి గంగాధర్

సోమందేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో బాధ్యతా యుతమైన సీనియర్ నాయకులపై విమర్శలు చేసిన మాజీ ఎంపి హర్షకుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులపై విమర్శలు చేస్తున్న హర్షకుమార్, డాక్టర్ రామచంద్రరావు, ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డిలపై చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మొన్న రాజమండ్రిలో ప్రెస్ మీట్ పెట్టి టిడిపి చంద్రబాబుకు అనుకూలంగా హర్షకుమార్ మాట్లాడిందే కాకుండా, టిడిపికి అనుకూలంగా పని చేస్తున్నట్లు మాట్లాడటం సరికాదన్నారు. పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీకి ఎంతో కాలంగా సేవలు అందించిన పై ముగ్గిరికి సముచిత స్థానాలు కల్పించడం గుర్తించాలన్నారు. కష్ట కాలంలో పనిచేసిన గిడుగు రుద్ర రాజు, ఎన్.రఘువీరారెడ్డిలను చులకనగా మాట్లాడటం ఈ స్థాయికి తగదని హెచ్చ రించారు. పార్టీ అధిష్టానం ఇప్పటికైనా హర్షకుమార్‌పై చర్యలు చేపట్టాలని కోరారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ

సభ్యత్వ కిట్లను అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. జనసేన పార్టీ చిలమత్తూరు మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు అగ్గి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి మూర్తి, కార్యదర్శి ధర్మేంద్ర, జనసైనికులు, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

కొండాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

గోరంట్ల,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

గోరంట్ల మండలం కొండాపురం సచివాలయం వద్ద శనివారం ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా,తహశీల్దార్ రంగనాయకుల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాయి సుప్రిత,డాక్టర్ సుధేష్ణ,ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టరన విజయ భారతి,డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొండాపురం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ పరిధిలోని 353 మందికి పరిక్షలు నిర్వహించి 153 మందికి కంటికి ప్రత్యేకంగా చూసి 50 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీళామూర్తి,జడ్పిటిసి పాలే జయరాం నాయక్,మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప,సర్పంచ్ అనిత రమణ,జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (సమర)గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, ఎంపిహెచ్ఓలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు,ఆశా వర్కర్లు,అంగన్వాడి టిచర్లు, గ్రామ వాలంటీర్లు,పంచాయతీ నాయకులు,గృహ సారథులు,ప్రజలు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు

బుక్కపట్నం రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మెరుగై వైద్యం అందించబడుతుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం బుక్కపట్నం మండలం,మారాల గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి శ్రీధర్, జడ్పిటిసి శ్రీలత గోవర్‌ధన్‌రెడ్డి, మండల కన్వీర్ సుధాకర్ రెడ్డి, మండల అగ్రిబోర్డు ఛైర్మన్ కె.వెంకటచౌదరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పేదలందరి ఆరోగ్య పరిస్థితిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం వారు ఏర్పాటు చేసిన జగనన్న స్త్రీ శిశు సంరక్షణ, పోషణ అవగాహణసదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యాదాలంకపల్లి సర్పంచ్ పి.విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి ఆదినారాయణ, ఎంపిడిఓ జి.శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్ వీరమ్మ, డాక్టర్లు జీవన్, శివరాం, నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, ప్రాథమిక హాస్పిటల్ సిబ్బంది, సింగిల్ విండో అధ్యక్షులు బి.రమణారెడ్డి, జెఎసి కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, గంగమనాయుడు, రాజేంద్రయాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు

కౌన్సిలర్లు తోడ్పాటు ఎంతో అవసరం

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో కౌన్సిలర్ల యేక్క సహాయ సహకారాలు ఎంతో ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గల కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సమావేశం చార్మన్ అధ్యక్షతన జరిగింది. అజెండాలోని 31 ఆంశాలతో పాటు అత్యవసర అజండాను చదివి వినిపించి కౌన్సిలర్ యేక్క అమోదమును పోందారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు అనేక వార్డు సమస్యలు చైర్మన్ దృష్టికి తీసుకోచ్చారు. ముఖ్యంగా సిసి రోడ్లు,డ్రైనేజి,వీధి దీపాలు అపరిశుభ్రత లాంటి అంశాలను తీసుకోని రాగా,అతి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్‌లో పట్టణంలోని తిక్కస్వామి నగర్,రామ్‌నగర్, దుర్గానగర్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా పట్టణంలో పలుచోట్ల ప్రమాదాలు అదికంగ జరుగుతుండడంతో సీసీ కెమారాలు ఏర్పాటుకు అమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైప్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, శంషాద్ బేగం,కో అప్షన్ సభ్యులు రామకృష్ణ,మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్.ఇంజనీరింగ్ విభాగం ఈఈ సత్యనారాయణ,డిఈ ఓన్నూరప్ప,శానిటరి ఇంస్పెక్టర్లు స్యమ్‌సన్,ఇంజనీరింగ్ విభాగం ఏఈలు,అకౌంటెంట్ శ్రీనివాసులు, టిపిఓ సుబ్బరాయుడు.వివిధ విభాల అధికారులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

-ఎపిటిఎఫ్ నాయకుల ధర్నా

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ప్రభుత్వం సిపిఎస్, జిపిఎస్‌లను వదిలి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఆర్.చంద్ర, ఎస్.రవీందర్ రెడ్డి, పి.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ జవ్వాజి నారాజు, రమణారెడ్డి, బలరాం, నాగభూషణం, తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిపిఎస్ అనేది సిపిఎస్ కన్నా ఘోరమైనదని, దానిని అందరూ వ్యతిరేకించాలని కోరారు. ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని, మూడు డిఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాక భ్రష్టు పట్టిందని, 117 జీవోనురద్దు పరచాలని కోరారు. విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరిని తప్పు పట్టారు. ఆయన విద్యాశాఖ కార్యదర్శిగా కాకుండా ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్‌లా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ధర్నా అనంతరం డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ రావు, రామాంజి, రాజశేఖర్, ఆంజనేయులు, శంకర్‌నారాయణ, బయన్న, రంగిష్, నాగరాజు పాల్గొన్నారు.

భవ్యశ్రీ కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న తెదేపా బిసి సంఘాల నాయకులు

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా పెనుమూరు లో హత్యకు గురికాబడిన భవ్యశ్రీకి న్యాయం చేయాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు కలెక్టరేట్‌లో డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బిసికి చెందిన భవ్యశ్రీని కంత మంది హత్య చేశారని, నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై బాలికలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికి దశ లేని ఒక దిశ చట్టాన్ని తెచ్చి మహిళలను మోసం చేశారన్నారు. మైనర్‌బాలిక భవ్యశ్రీ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిందన్నారు. ఈ హత్య జరిగి 10 రోజులు అవుతున్నప్పటికీ ముఖ్యమంత్రి, హోం మంత్రి,తో పాటు ఉన్నతాధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే హత్య చేసిన వారని పట్టుకొని భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని, మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ పల్లపు రవీంద్ర, రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, వాల్మీకి సాధికారత సమితి జిల్లా కన్వీనర్ రామాంజినేయులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అంజనప్ప, వడ్డెర సంఘం నాయకులు పీట్ల సుధాకర్, నాయనకోట ఆంజనేయులు, అమడగూరు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త

ఎంపికైన విద్యార్థులు

ఇటీవల అనంతపురం జిల్లాలో బ్యాడ్మింటన్ అసోషియేషన్ సబ్ జూనియర్స్ అండ్ జూనియర్స్ బాలుర విభాగంలో అండర్-16లో ఎంపికైన క్రీడాకారులు నవనీత్,చిరంజీవి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శైలజ,ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్‌న16లో ఎంపికైన క్రీడాకారులునవనీత్,చిరంజీవిలు కర్నూలు జిల్లా మహానందిలో జరిగే రాష్ట్రస్థాయి పోటిల్లో పాల్గొంటారని తెలిపారు.అదేవిధంగా అండర్-19 విభాగంలో ఎంపికైన ఫసి ఉల్లా,మనోజ్‌లు కూడా రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.క్రీడల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు హెచ్ఎం శైలజతో పాటు ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర,హిందీ పండిట్ వేణుగోపాల్ ఆచారి తదితర సీనియర్ ఉపాధ్యాయులు,విద్యార్థులను అభినందించారు.

తెదేపా ఆధ్వర్యంలో 'మోత మోగిద్దాం '

బైక్‌ర్యాలీ ద్వారా మోత మోగిస్తూ నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

కొత్తచెరువు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ తెదేపా నాయకులు భారీ ఎత్తున మోత మోగిద్దాం కార్యక్రమం ద్వారా నిరసన తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కొత్తచెరువులోని నాలుగురోడ్ల కూడలిలలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ బైక్ హారన్‌లు, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ బూరలు ఊదూతూ పెద్ద ఎత్తున శబ్ద కాలుష్యం సృష్టించారు. అలాగే మండల వ్యాప్తంగా వివిధ పంచాయతీ కేంద్రాలలో డప్పులు వాయించడం, గంటలు కొట్టడం, తప్పెట్లు, తాళాలు, తట్టలను కొడుతూ అనేక రూపాల్లో నిరసన తెలియజేశారు. వైకాపా ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోక పోతే తీవ్ర పరిణామాలు తప్పని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

అంజలి కుమారికి చెక్‌ను అందిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎంటి విభాగంలో ఎఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కిరణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన సతీమణి అంజలి కుమారికి శాఖ పరంగా రావాల్సిన కార్పస్ ఫండ్ లక్ష రూపాయల చెక్కు వారి కుటుంబ సభ్యులకు ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి అందజేశారు. ఈ మేరకు శనివారం ఎస్‌పి కార్యాలయం నందు వారి మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్

03ATP30_03ATP30.qxd 01-10-2023 AM 12:00 Page 1

సాయినాథ్‌గౌడ్ సేవలు మరువలేని - ఘనంగా సాయినాథ్‌గౌడ్ వర్ధంతి

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గ అభ్యున్నతికి ప్రత్యేకించి పామిడి అభివృద్ధికి గుత్తి మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ అందించిన సేవలు మరువలేనివని టిడిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, కన్వీనర్లు ముసలిరెడ్డి, జింకల రామకృష్ణ కొనియాడారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే సాయినాథ్‌గౌడ్ వర్ధంతిని పురష్కరించుకుని శనివారం టిడిపి శ్రేణులు ఆయన చిత్రపటానికి. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తి ఎమ్మెల్యేగా సాయినాథ్‌గౌడ్ పామిడి అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. నియోజకవర్గ అభ్యున్నతి, పార్టీ నిర్మాణానికి సాయినాథ్‌గౌడ్ చేసిన సేవలను గుర్తించిన టిడిపి అధినేత, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాయినాథ్‌గౌడ్ మరణానంతరం ఆయన సోదరుడైన జితేంద్రగౌడ్‌కు గుంతకల్లు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా చేశాడని తెలియజేస్తూ పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని అందుకు నిదర్శనం ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ అన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడును మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేయటానికి మనందరం అలుపెరుగని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో టిడి పి నాయకులు గ్రామపంచా య తీ మాజీ వార్డు సభ్యులు హమాలీ గోపాల , రాజేష్‌నా యక్, నల్లబోతుల శ్రీనివాసులు, టి.టి. రమణ్‌రావు, కరూరు శివశంకర్, రంగముని, సూర్య నారాయణ, అనుంపల్లి శ్రీనివా సులు, బాలరాజు, కాళాపురం మురళీ, కండ్లపల్లి శ్రీనివాసులు, ఓబుళాపురం వెంక టేష్, దేవరపల్లి దాస్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

.సాయినాథ్‌గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి శ్రేణులు

చంద్రబాబుకు అరెస్టుకు నిరసనగా టీడీపీ కార్యకర్తలు శిరోముండనం
- తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం శింగనమల మండల కేంద్రంలో టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివా సులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిరోముండనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న నారా చంద్రబాబునాయుడుని అక్రమ కేసుతో అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయనను వెంటనే విడుదలచేయాలని ఆ పార్టీ కార్యకర్తలు శిరోముండనం చేయిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆది నారా యణ, దేరంగుల శంకర య్య, సుధాకర్‌నాయుడు, రంగస్వామి, నరేష్‌కుమార్, ప్రసాద్, రామదాసు, నాగ రాజు, బాబావలి, పట్నం అంకన్న, రామదాసు, మాధవ, రోగప్ప, లక్ష్మన్న, రంగనాథ్, నవీన్‌కుమార్, మునయ్య, ప్రసాద్, వెంకటేష్, చంద్రలు శిరోముండనం చేయించుకున్నారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బండి పరుశురామ్, నాగభూషణ, వెంకటప్ప, బెస్త నారాయణ స్వామి, అమర్‌నాథ్, మహ్మద్ గౌస్, సావిత్రమ్మ, వెంకటరమణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిరోముండనం చేయించుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

ప్లకార్డులుపట్టుకుని నిరసన తెలుపుతున్న దృశ్యం

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి
- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.వి.నారాయణరెడ్డి

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.వి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమంలో బాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో వాలంటరీలు మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందిద్దామని తెలిపారు. మొక్కలను నాటడం కారణంగా అవి పెరిగి నీడనిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని తద్వార వర్షాలు కురుస్తాయన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రకృతిని కాపాడుకోవటానికి మొక్కలను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారిం చాల్సిన అవస రం ఎంతైనావుందని తెలియజేశారు. స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమంలో బాగంగా 10 రోజులుగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఎన్ ఎస్ఎస్ వాలంట రీలను కళాశాల ప్రిన్సిఫల్‌సు భద్రమ్మ అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల పిడి రామకృష్ణ, అద్యాపకులు అక్కులన్న, రాజ్యలక్ష్మి, గోపి, రఫీ, మల్లేశ్వరీ, రాధ, శాంతకుమారి, అనంతయ్య, రాములు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న ప్రిన్సిఫల్, అద్యాపకులు, వాలంటరీలు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రక్తదాన శిభిరం ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లా సర్వజన ఆసుపత్రి వారి సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిభిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ శ్రీపిఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం యొక్క ఆవశ్యతను ఎంతగానో కొనియాడారు. కళాశాల సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ మాట్లాడుతూ.. ఎస్ఎస్‌బిఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిరోజు కనీసం ఐదు ఆరుగురికి రక్తాన్ని ఇస్తుంటారని చెప్పారు. ప్రతి సంవత్సరం కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎసిసి వారు రక్తదాన శిభిరాన్ని, రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, పాలక మండలి సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మెడికల్ ఆఫీసర్ బి.జనార్ధన్ నాయక్, నర్సింగ్ ఆఫీసర్ సురేష్, పవన్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. రమాదేవి, అధ్యాపకులు డాక్టర్ ఎన్ ఓబిరెడ్డి, డాక్టర్ జయ రాం, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ కార్తికేయ, శివ భార్గవ నిఖిత వందన స్రవంతి భావన అంకిత భాను ముని నంద తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిభిరంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

వైకాపా ప్రభుత్వానికి ముగింపు పలుకుదాం
- గుమ్మేపల్లి సర్పంచు డేల లలితమ్మ - టిడిపి అనంత పార్లమెంట్ అధికార ప్రతినిధి డేల కృష్ణమూర్తి

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వానికి ముగింపు పలుకుదామని గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, టిడిపి అనంత పార్లమెంట్ అధికార ప్రతినిధి డేల కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ నేతలు కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం చంద్రబాబు అక్రమ అరెస్టు నుంచి విడుదల చేయాలని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, రానున్న ఎన్నికల్లో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు డేగల శ్రీనివాసులు, లక్ష్మయ్య, కోయగూర పెద్దన్న, ఓబులపతి, ఓబులేసు, బెస్త నారాయణస్వామి, అంకన్న, రామదాసు, తోట రామమూర్తి, గంగాధర్, కొండప్ప, హేమంత్, ఓబులపతి, డేగల రమేష్, శ్రీరాములు, మల్లికార్జున, గణేష్, డేగల హాజి, డేగల కిరణ్, పెద్ద ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సాయి సీడ్స్ ఎంటర్ ప్రైజర్ ఆకస్మిక తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

స్టాకును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ

శింగనమల,
సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరులో ఏర్పాటు చేసిన సాయిసీడ్స్ ఎంటర్‌ప్రైజస్‌ను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పప్పుశనగ, విత్తన శాతం మొలక నాణ్యతను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశృలించారు. 643 క్వింటాళ్లు ప్రాసెస్ అయిందని, 200 క్వింటాళ్లు ఇతర మండలాలకు పంపిణీ చేశామని, సాయిసీడ్స్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ రాకేష్‌నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి అన్వేషకుమార్ పాల్గొన్నారు.

3 నుంచి రిసోర్స్ పర్సన్ ఉద్యోగాల అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్షలో సహిత విద్య విభాగములో ఖాలీగా ఉన్న రిసోర్స్ పర్సన్ (ఎం.ఆర్., హెచ్ఐ/విఐ) పోస్టులకు దరఖాస్తు చేసుకుని స్టేట్ సమగ్ర శిక్ష ఆఫీస్ విడుదల చేసిన జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన ప్రక్రియను ఈ నెలలో మూడున ఎంఆర్‌కు, 4న టిహెచ్ ఐ/విఐకు అనంతపురం సమగ్ర శిక్ష కార్యాలయంలో నిర్వహిస్తు న్నామని ఏపిసి వి.నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్‌కు 144, హెచ్ఐ/విఐకు 120 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందుకు గాను దరఖాస్తు సమయమును సమర్పించిన సర్టిఫికెట్స్ 2 సెట్స్ గెజిటెడ్ అధికారి ధృవీకరణతో, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులతోపాటు హాజరు కావాలన్నారు.

ఆంధ్రరాష్ట్ర ఆవతరణ సభ

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి మద్రాస్‌రాష్ట్రం నుంచి విడివడి తెలుగువారు ఆంధ్రరాష్ట్రంగా 1953 అక్టోబర్ 1న ఏర్పడి డెబ్బై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు యస్‌యస్‌బియన్ కళాశాలలోని మేమన కేంద్రంలో జరిగే సమాలోచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేమన ఫౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి, హరినాథరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు నాటి పరిస్థితులు, పోరాట స్ఫూర్తితో పాటు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక తదితర అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. విద్యావంతులు మేధావులు, ప్రజలు సంఘాలు పాల్గొనాలని కోరారు.

బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి కాంట్రాక్టర్లకు ఆదేశించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 30ప్రభా తవార్త:

అనంతపురం రూరల్ మండల పరిధిలోని రుద్రంపేట పంచాయితీ సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంక ట రామిరెడ్డి కాంట్రాక్టర్లకు ఆదేశించారు. రుద్రంపేటలో జరుగుతున్న బ్రిడ్జి పనులను ఆయన ఇంజనీరింగ్ అధి కారులు, స్థానిక సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వైకాపా నాయకులతో కలసి శనివారం పరిశీలించి డిసెంబర్ నాటికి బ్రిడ్జి పనులు పూర్తి ఆయ్యేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైకాపా నాయకులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

బిజెపి ఎంపి బిదూడిపై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

పార్లమెంట్ ప్రత్యేక సమావే శాల నేపథ్యంలో బిఎస్పీ ఎంపి దానిష్ అలీపై బిజెపి ఎంపి బి దూడి అసభ్యకరమైన పదజాలంతో అవమానంగా మాట్లాడటం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మీడి యాకు ఒక ప్రకటన విడుదల చేశారు. దానిష్ అలీని ఉగ్రవాదిగా, తీవ్రవాదిగా, కత్నా చేయించు కున్న వాడుగా అమానవీయ కోణంలో పరుషవ దాలను పార్లమెంట్ సాక్షిగా బిజెపి ఎంపి బిదూడి మాట్లాడిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కూడా నివారించక పోవడం దురదృష్టక రమన్నారు. తక్షణం ప్రధానమంత్రి నరేంద్రమోదీ గౌరవసభలో జరిగిన విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని బిజెపి ఎంపి బిదూడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేసి సభా మర్యాద కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

ప్రజలకు మెరుగైయిన వైద్యసేవలు అందించాలి మండల ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైయిన వైద్యసేవలు అందించాలని ఆలోచనతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని మండల ప్రజాప్రతినిదులు అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రేకులకుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉంచాలని ఫ్యామిలి డాక్టర్‌ను అందుబాటుతో గ్రామ స్థాయిలోనే వైద్యచికిత్సలు అందిఇవ్వడం జరుగుచున్నది. గ్రామాల్లో దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారికి ఈ వైద్యశిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి 321 మంది వివిద అనారోగ్యసమస్యల పై చికిత్సలు తీసుకోవడం జరిగిం ది. ఇందులో ఇందులో 156 మందికి పరిక్షలు నిర్వహించగా 52 మందిని గవర్నమెంట్ ఆసుపత్రికి రెఫర్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జడ్పిటీసి నీలం భాస్కర్, వైస్ ఎంపీపీ2 సాకే విజయలక్ష్మి సర్పంచు సాకే నరసమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, మాజి సర్పంచు సాకే నారాయణస్వామి, సాకే లక్ష్మినారాయణ, మండల సెప్పల్ ఆఫీసర్ శ్రీదేవి, ఎంపీడిఓ తేజో త్స్న, ఇఓ ఆర్‌డి దామోదరమ్మ, కొర్రపాడు వైద్యాదికారి శ్రీహర్ష, సచివాల యం సిబ్బంది, వైద్యసి బ్బంది, అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ఎంపిడిఓ తేజోత్స్న

పంపనూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

ఆత్మకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ఈ కార్యక్రమంలో ఎత్తున పాల్గొని ఆరోగ్య సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకొచ్చి పలు పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు దయాకర్ మాట్లాడుతూ రాష్టముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికి ఉచితంగా వైద్యసేవలు అందించడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టాడని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైద్యం పట్ల మెదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పంపనూరులో నిర్వహించిన ఆరోగ్య వైద్యశిబిరంలో 352 మంది వైద్య పరీక్షలు చేయించుకొనగా మెరుగైన వైద్య ం కోసం 38 మందిని రెఫర్ చేయగా, 7 మందికి సర్జరీ కోసం ఎంపిక చేశామన్నారు. కంటి పరీక్షలు 64 మందికి చేయగా, 42 మందికి కంటి అపరేషన్‌లకు, ఆరోగ్యశ్రీకి 12 మంది ఎంపిక చేశామ న్నారు. ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంపనూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

ప్రభుత్వం తెచ్చిన దిశ చట్టం ఎక్కడ
- ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు మంజునాథ్ డిమాండ్ - భవ్యశ్రీ మృతికి కారణమైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలి - భవ్యశ్రీకి వెంటనే న్యాయం చేయాలి

రాప్తాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఇంటర్ చదువుతున్న భవ్యశ్రీకి న్యాయం చేయాలని రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భవ్యశ్రీ మృతిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగాఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకుడు మంజునాథ్ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, వేణుగోపాలపురం గ్రామానికి భవ్యశ్రీ మృతి పట్ల తీవ్రంగా ఖండించారు. భవ్యశ్రీ స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవతసం చదువుతోందని చదువులో చలాకీగా ఉండే అ మ్మాయి బావిలో శవమై తేలడం పలు అనుమానాలు రేకెత్తిస్తోందని ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి పోలీస్ వారు నిజానిజాలు వెలికి తీసి ఇందులో దోషులుగా తేలిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలిపారు. భ వ్యశ్రీ మృతి కేసులో న్యాయం చేయ కుండా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు దర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లి కార్జున, సాయికుమార్, చిన్న పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

మోత మోగిద్దాం కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నిరసనలు

ఆత్మకూరు,
సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ తలపెట్టిన మోత మోగిద్దాం కార్యక్రమం మండల కేంద్రమైన ఆత్మకూరులో వాల్మీకి సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు కందుల ఓబుళపతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఓబుళపతి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ తెదేపా చెప్పట్టిన నిరసన కార్యక్రమాలకు ప్రజలు చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తలపెట్టిన మోత మోగిద్దాం కార్యక్రమంలో ఆత్మకూరు ప్రజలు రాత్రి ఆర్ద గంట పాటు శబ్దం చేస్తూ నిరసనలు తెలియపరిచారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



నిరసనలు వ్యక్తంపరుస్తున్న తెదేపా నాయకులు

ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రూ.కోటి రుణ వితరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

స్వయం సహాయక బృందాలకు ఎడిసిసి బ్యాంకు రామ్‌నగర్ శాఖ ద్వారా కోటి రూపాయలు అందించారు. శనివారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్ పర్సన్ లిఖిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా సంఘాలకు విడుదల చేసిన రుణాల మెగా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడిసిసి బ్యాంకు ద్వారా మహిళా సంఘాలకు అతి తక్కువ వడ్డీకి రుణాలు అందిచేస్తున్నామని ఇప్పటికే పలు మహిళా సంఘాలకు తమ బ్యాంకు ద్వారా రుణాలు పొంది ఆర్థిక స్వావలంబన పొందారని గుర్తు చేశారు. మహిళా సంఘాలకు అందించే రుణ వితరణలో బ్యాంకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా రుణాలను అందచేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు పాలకవర్గం సభ్యులు జనార్ధన్‌రెడ్డి, బ్యాంకు సిఇఒ ఎబి రాంప్రసాద్, జిఎం సురేఖరాణి, డిజిఎం సుఖదేవ్, బాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

చెక్కు అందచేస్తున్న దృశ్యం

మచ్చలేని చంద్రున్ని అజ్ఞాతంలో పెట్టారు
- ఆలం వెంకటనరసానాయుడు

నార్పల రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని ద్విసభ్య కమిటీ సభ్య లు ఆలం నరసానాయుడు సూచనల మేరకు జిల్లా నాయకులు ఆలం వెంకటనర సానా యుడు అధ్యక్షతన శనివారం 18వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా డప్పు కొట్టి ఇనూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ప్రజల సొమ్ము దోచు కుని దాచుకునే అలవాటు లేదని బాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలా ంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేశార న్నారు. మచ్చలేని చం ద్రున్ని అజ్ఞా తం లో పెట్టారన్నారు. చంద్ర బాబునా యుడు స్కిల్ డవలప్‌మెంట్‌లో 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించార న్నారు. మరెందరో ఔత్సాహికులు కంపెనీలు కూడా ఏర్పాటు చేసుకున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిట్టు రంగారెడ్డి, మల్లికార్జున, పిఎల్ లక్ష్మినారాయణ, తలారి కుళ్లాయప్ప, చంద్రబాబు నాయుడు, రాఘ వరెడ్డి, బోరు నాగార్జున, గణేష్, హరీష్, మహేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డప్పు కొడుతున్న ఆలం వెంకటనరసానాయుడు

ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష

నార్పల రూరల్,
సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నాయనపల్లి సచివాలయం పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి శ్రీదేవి ఆధ్వర్యంలో న్యూట్రీషన్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో చిరుధాన్యాలతో కూడిన వంటకాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూంగాయలు, అంగన్‌వాడి కేంద్రంలో అందించే టిహెచ్ఎస్ కిట్, వైఎస్ఆర్ కిట్, బాలామృతం ప్రదర్శనలో వుంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా అధికారులు హాజరై ఐసిడిఎస్ వారు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. అంగన్‌వాడివారు అందిస్తున్న పౌష్టికాహారం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారైన కమీషనర్ ఆరు నెలలు నిండిన బిడ్డకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ భారతి, సూపర్‌వైజర్ సునాలిని, అంగన్‌వాడి కార్యకర్తలు శైలజ, మస్తాన్‌బీ, శ్రీదేవి, బయమ్మ, రామాంజనేయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రీషన్ స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారులు

ర్రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు సనప విద్యార్థులు

ఆత్మకూరు,

04ATP30_04ATP30.qxd 30-09-2023 PM 11:59 Page 1

ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

- జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ భోగాతి వెల్లడి

మాట్లాడుతున్న డాక్టర్ అనీల్‌కుమార్

రోగులకు వైద్యసేవలను అందిస్తున్న వైద్యనిపుణులు

మందుల వివరాలను తెలుసు కుంటున్న బోయ గిరజమ్మ, భోగాతి

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యా ంధ్రప్ర దేశ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్ర జలను ఆర్యోగవంతులుగా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మో న్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కా ర్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారని జ డ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పే ర్కొన్నారు. ప్రజారోగ్యాల పరరక్షణ కోసం ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని శనివారం మ ండల పరిదిలోని వంకరాజుకాల్వ గ్రామంలో జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరి జమ్మ, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసంద ర్భం గా వారు మాట్లాడుతూ ప్రజాభివృద్ధే జగనన్న లక్ష్యం అన్నారు. ప్రతి ఇం టి కి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్‌రె డ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జననన్న ఆరోగ్య సురక్ష ప్రివె ంటీవ్ హెల్‌కేర్‌లో నూతన అధ్యాయం అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రతిఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య సమస్యలు తె లుసుకుంటూ ఉచితంగా పరీక్షలు చేపట్టడం, వైద్యశిభిరాలను ఏర్పాటు చేసి స్పెషలిస్టు డాక్టర్ చేత వైద్యసేవ లందించటం, మందులు, కళ్ళద్దాలు, హె ల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాపై అవగాహణ, అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు తరలించటం లాంటి వా టితో ప్రజలను పూర్తి ఆరోగ్యవంతు లుగా తీర్చిదిద్దటం జననన్న ఆర్యోగ సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని వివరించా రు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రె డ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గదర్శ కు లుగా మారారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయ నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు బోయ గిరిజమ్మ, భోగాతి మురళీమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన ఉచిత వైద్య శిభిర ంలో వైద్యనిపుణులు ప్రజలకు వైద్యసేవలను అందించి మందులను అందజే శారు. ఈకార్యక్రమంలో ఎద్దుల పల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అ నీల్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు లావనూర్ శోభామధుసూదన్‌రెడ్డి సర్పం చు తలారి లక్ష్మిదేవి, తహశీల్దార్ సునీ తాబాయి, ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ నాయకులు తలారి నరశింహ, బెల్లాల రమణారెడ్డి, పిహెచ్‌సి సిబ్బంది, ఆరో గ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష..!

- వైద్య ఆరోగ్య రంగానికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయింపు - ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని జల్లెడపట్టి ప్రతి ఇంటి గడప వద్దనే ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం వైసీపీ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఇది ప్రివెంటివ్ హెల్త్ కేర్‌లోనే సూతన అధ్యాయమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ఉచిత వైద్య శిబిరంలో తానే స్వయంగా పరీక్షలు చేయించుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ఉచితంగా వైద్య పరీక్షలు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి స్పెషలిస్టు డాక్టర్ల సేవలను వినియోగించుకొని మందులు అందించడం జరుగుతోందన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వడం, హెల్త్ ప్రొఫైల్ మ్యాపింగ్‌తోపాటు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, ఆరోగ్య ఆసరాపై అవగాహన కల్పించి అవసరమైతే ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపడం జరుగుతోం దన్నారు. 45 రోజుల వ్యవధి లో రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మం దికిపైగా డాక్టర్లతో 1.67 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ 14 రకాల యయాగ్నస్టిక్ కిట్స్, 172 రకాల మందులో ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించడం చా రిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఖుష్బుకొఠారి, ఎం పీడీఓ యం.డి. అమృత్‌రాజ్, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పా ర్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో బిపీ పరీక్షల చేయించుకొ ంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష పేదవారికి రక్ష

- రాష్ట్ర పాఠశాల ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 45 రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా హెల్త్‌క్యాంపులు నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర పాఠశాల ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద ఏర్పా టు చేసిన హెల్త్‌క్యాంపును ఆయన సందర్శించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయ న తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.62 కోట్ల కుటుంబాలు ఆరోగ్య వంతంగా ఉండాలన్న లక్ష్యంతో 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పిటిసి కంచిరెడ్డి సుధ, వైసీపీ సీనియర్ నాయకులు బలపనూరు అశోక్, సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఆ పార్టీ నాయకులు లక్ష్మినా రాయణరెడ్డి, ఎన్‌వి.నారాయణ, చెన్నకేశవులు, ఎంపిడిఓ నిర్మలాకుమారి, తహశీల్దారు ఈశ్వరమ్మ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, తరిమెల డాక్టర్ ఫిర్దోషి, శింగనమల సిహెచ్‌సి డాక్టర్ రమణనాయక్, ప్రత్యేక వైద్యులు, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాంపును పరిశీలిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

మెడికల్‌కిట్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

జగన్‌ను చీదరించుకుంటున్న ప్రజలు

- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి - చేతికి సంకెళ్లతో నిరసన - 18న కొనసాగిన రిలే నిరాహార దీక్ష

పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై జగన్‌ను ప్రజలు చీదరించుకుం టున్నారని శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని అంబేద్కర్‌కూ డలి వద్ద బికె ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో చేతికి సంకెళ్లు వేసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి 38 కేసుల్లో లక్షల కోట్ల అవినీతికి పా ల్పడ్డారని ఆరోపించారు. బెయిలుపై ఉన్న జగన్‌మో హన్‌రెడ్డిని రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారన్నారు. తక్షణం జగన్ బెయిల్ రద్దు చేసి జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాం తాల్లో జగన్ చేస్తున్నారా అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలోసిద్ధ లింగప్ప, రవిశం కర్, అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చిన్న వెంకట రాముడు, పాల దుగు చంద్ర, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, రాష్ట్ర అంగన్‌వాడీ అధికా రిక ఉపాధ్య క్షురాలు నాగ మణి, జిల్లా అధికార ప్రతినిధి రఘువీరా చౌదరి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దార పనేని రామ లింగ, సీనియర్ నాయకులు కన్నాస్వామి, పుల్లగూర్ల శ్రీనివా సులు, షమున్, కౌన్సిలర్ గీతా హనుమంతు, శ్రీనివాసులు, సిపిఐ శ్రీరా ములు, రామకృష్ణ, హనుమంతు నాయక్, జావిద్, తెలుగు మహిళ నియో జక వర్గప్రధాన కార్యదర్శి అనురాధ, సుజాత, రత్నమ్మ, వెంకట లక్ష్మ మ్మ, దేవి, అరుణ, విజయ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రియాజ్, ఆవుల నరేంద్ర, చంద్ర, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, పోతిరెడ్డి, గుట్టూరు నాగరాజు, ఆదిశేషు, పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలు గుదేశం పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేతికి సంకెళ్లతో నిరసన దీక్ష చేస్తున్న టీడీపీ నేతలు

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

టిడిపి నిరసన ధ్వనులు.. వైసీపీ నేతల గుండెల్లో అలజడులు

- ఈ శబ్దాలు తాడేపల్లిలో ఉన్న జగన్ చెవులకు తగిలాయి - త్వరలో ఆయన కళ్లు తెరిపించేలా నిరసనలు ఉంటాయి - మోత మోగిద్దాం కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

రామగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

టిడిపి చేపట్టిన నిరసన ధ్వనులు తాడేపల్లిలో ఉన్న సీఎం జగన్‌కి తగిలాయని దీని ద్వారా ఆయన చెవులకు ప్రతిపక్షాల నిరసనలు ఎలా ఉటాయో వినిపించాయని మాజీ మంత్రి పరి టాల సునీత అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు రామ గిరి మండలం వెంకటాపురం గ్రామంలో మోత మోగిద్దాం కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. సునీత ఇంటి వద్ద నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు అలాగే వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీగా గ్రామ నడిబొడ్డుకు చేరుకున్నారు. నల్ల కండువాలు వేసుకుని నిరసనగా అందరూ ఒక్క చోటు చేరారు. అనంతరం డప్పులు, తప్పెట్లుమోగిస్తూ అలాగే తట్టలపై గరిటలతో కొడుతూ మరికొం దరు విజిల్స్ వేస్తూ, మోటారు సైకిల్స్ హారన్ మోగిస్తూ నిరసన కార్యక్ర మాన్ని చేపట్టారు. రాత్రి 7 గంటల నుంచి 7:5 వరకు 5 నిమిషాల పాటు.. ఈ ధ్వనుల నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ ధ్వనుల నిరసనతో వైసీపీ నాయకుల గుండెల్లో అలజడులు మొదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమం ద్వా రా నిరసనల స్థాయి ఏంటి అన్న ది వారికి వినిపి ంచిందన్నారు. అలాగే త్వరలో చేపట్టబోయే నిరసనలతో జగన్ కళ్లు కూడా తెరుచు కుంటాయని సునీత అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఏదో సాధించినట్టు సీఎం జగన్‌తోపాటు వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారని, కానీ దాని ప్రభావం ఏంటన్నది రానున్న రోజుల్లో చూస్తా రన్నారు. చంద్రబాబు కచ్చితంగా జైలు నుంచి బయటికి వస్తారని వచ్చే ఎన్ని కల్లో టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఇప్పుడు పైశాచిక ఆనందం పొందిన వారంతా అప్పుడు తగిన మూల్యం చెల్లించుకుంటారని సునీత హెచ్చరించారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యాలు

పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నిరసన

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి పట్టణంలో శనివారం సాయంత్రం ధ్వనుల నిరసన జనుల కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టపర్తిలోని సత్యమ్మ దేవాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు ధనుల నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇతర అనుచరులు తప్పెట, డ్రమ్ములు కొడుతూ ఈలలు వేసుకుంటూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

డప్పు కొడుతూ నిరసన తెలియజేస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పశుపోషణకు ప్రభుత్వం చేయూత..ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పశు పోషణకు చేయూతను అందిస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సిద్ధ రాంపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యా లయం అను సంధానమైన పశుపరిశోదన కేంద్రంలో ఏర్పాటు చేసిన (టి.ఎస్.పి) ట్రైబల్ సబ్ ప్లాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా హాజరైనారు. శింగనమల మండలం నాగుల గుడ్డం తాండ గ్రామాన్ని పశు పరిశోదన కేంద్రం దత్తకు తీసుకొని 28 మంది రైతులకు,బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెం దిన ఇద్దరు రైతులకు(టి.ఎస్.పి) ట్రైబల్ సబ్ ప్లాన్,ఐ.పిఏ.ఆర్ పశు పరి శోదన కేంద్రం పలమనేరు డాక్టర్ వేణు,ప్రదాన శాస్త్రవేత్త ఆర్థిక సహకారంతో ఒక్కొ కరికి రెండు చొప్పున నెల్లూరు బ్రౌన్ పొట్టేళ్ళను ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగ అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు రైతులకు ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరపాలన్నారు. పశు వ్యాధుల గురించి నిర ంతరం రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వ హిస్తామని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వారితోపాటువైకాపా నాయకులు చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆలూరి రమ ణరెడ్డి,వైకాపా జిల్లా ఎస్టీ సంఘం అధ్యక్షులు సాకే రామక్రిష్ణ, ఎంపీపీ సునీ త,జడ్పిటీసీ నీలం భాస్కర్, మండల కన్వీనర్ నరేష్,రామక్రిష్ణరెడ్డి, సర్పంచు కొండన్న, డాక్టర్ సర్జన్ రావు,డాక్టర్ శ్రీనివాస్ నాయక్,పశుపరి శోదన కేం ద్రం డాక్టర్ వేణురత్నకుమార్,డాక్టర్ పద్మనాటం తదితరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

విత్తన పొట్టేళ్ళను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మండల ప్రజాప్రతినిదులు

ప్రతి ఒక్కరి ఆరోగ్య రక్షణే సీఎం జగన్ సంకల్పం

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాధాన్యత నిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. నగరంలోని బుడ్డప్పనగర్, అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఎంపి తలారి రంగయ్య, మేయర్ మహ్మద్ వసీం, కమి షనర్ భాగ్యలక్ష్మిలతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య రక్షణ కోసమై 45 రోజులపాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇందులో ఆరోగ్య రక్షణకై ముందస్తు వైద్య పరీక్షలు నిర్వ హించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 3,256 వ్యాధులకు ఉచిత ంగా వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు .ఎంపి తలారి రంగ య్య మాట్లాడుతూ.. రోగం వచ్చాక ఇబ్బంది పడేకంటే ముందస్తుగానే రోగాలను గుర్తించే ప్రక్రియలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి సీఎం జగన్ శ్రీకారంచుట్టారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సాహ సోపేత నిర్ణయ ం అని కొనియాడారు. ప్రజలు తరచుగా వైద్యపరీక్షలు చేయిం చుకోవడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు మును పు ఎమ్మెల్యే, ఎంపిలు వైద్య శిభిరంలో షుగర్, బిపి పరీక్షల ను స్వయంగా చేయించుకు న్నారు. కార్యక్రమంలో డిప్యూ టీ మేయర్లు వాసంతి సాహి త్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిౌండ్డ, కార్పోరేటర్లు లీలావతి, సైఫుల్లా బేగ్, మీనాక్షమ్మ, సంపంగి రామాంజినేయులు, జయమ్మ, బాబాఫకృద్దీన్, శ్రీనివాసులు తోపా టు పలువురు అధికారులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు

బిపి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే, ఎంపి

వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల సిరివరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సు రక్ష హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం గ్రామా ల్లోనే అందించాలనే లక్ష్యంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సుర క్ష పథకానికి విశేష స్పందన ప్రజల నుంచి లభిస్తోందన్నా రు. మెరుగైన వైద్యం కోసం, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వెళ్లా ల్సిన దుస్థితి ఉండేది. ఆర్థిక స్తోమత లేని వారు చికిత్స చేయించుకోలేక మంచానికి పరిమి తమయ్యే వారన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ.. గ్రామాల్లోనే మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు వైఎస్ ఆర్‌సిపి హెల్త్ క్లీనిక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చి ందన్నారు. తాజాగా జగనను సురక్ష పేరుతో వైద్యులు, ఏఎన్ ఎం లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారిని గుర్తించి, 7 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కనుంపల్లి నరేందర్‌రెడ్డి ఎంపిపి వెంకట్ నారాయణ 2వ వైస్ ఎంపిపి కుంచం రామ్మోహన్‌రెడ్డి, సర్పంచు జగన్నాథ్‌రెడ్డి, శరివర ంగారెడ్డి, తాహశీల్దారు ఉషారాణి మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి, డాక్టర్ శమిస్ తాజ్ వైద్యాధికారులు, పలు శాఖల సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతి నిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

మన్యం మహిళా లోకం...పుట్టపర్తిలో కోలాహలం

- సాయి భక్తిని చాటిన వేలాది భక్తజనం

పుట్టపర్తిలో పార్వతీపురం మన్యం జిల్లా అశేష భక్తజనం కోలాహలం

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిఆల్ల అశేష సాయి భక్తజనంతో పుట్టపర్తి వీధులు కిటకిటలాడాయి. ఆ జిల్లాకు చెందిన సుమారు 5000 మంది భక్తులకు పైగా మన్యం పర్తియాత్ర పేరిట పుట్టపర్తి చేరుకున్నారు. మూడు రోజుల పాటు మన్యం పర్తియాత్ర నిర్వహిస్తున్నారు. మొదటి రోజు పుట్ట పర్తిలోని హనుమాన్ సర్కిల్ వద్ద కళాశాలలు, మంగళహారతులు, నగ ర సంకీర్తన, కోలాటం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. పుట్టపర్తి ప్రధాన వీధుల్లో అశేష భక్తజనం బారులు తీరి విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశ విదేశీ సాయి భక్తులు పార్వతీపురం మన్యం జిల్లా భక్తుల భక్తి రస కార్యక్రమాలు తిలకించి ఆనంద పరవశుల య్యారు. తమ ఆరాధ్యదైవం సత్యసాయి బాబా చెంతకు చేరుకుని అపురూ పమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం తమ పూర్వ జన్మ సుకృతంగా భావించారు. శనివారం సాయంత్రం హనుమాన్ కూడలి నుండి ప్రశాంతి నిలయం గేట్ ముంగిట నుండి విద్యాగిరి ప్రశాంతి నిలయం వరకు మహానగర సంకీర్తననిర్వహించారు. ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరం నందు బాబా మహాసమాధిని దర్శించుకకొని మరో రెండు రోజుల పాటు పార్వతీపురం మన్యం జిఆల్ల సాయిభక్తులు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా మోగిన మోత

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

.సైకో సీఎం జగన్ రెడ్డి చెవులు చిల్లులు పడేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మోత మోగిం చారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యు లు, మాజీ మంత్రి కాలవ శ్రీనివా సులు ప్రకటించారు. నంద్యాల నుంచి అనంతపురం దారిలో జిల్లా సరిహ ద్దులో బాట సుంకులమ్మ గుడి సమీ పంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఆయన మోత మోగిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద డ్రమ్మును మోగిస్తూ శబ్దాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ పిలుపునకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రజలు స్పందిం చడం విశేష మన్నారు. ఎవరికి తోచిన పద్ధతుల్లో వారు సరిగ్గా ఏడు గంట లకు శబ్దం చేశారన్నారు. చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపా రని చేసిన జగన్‌మోహన్‌రెడ్డిపై కసి తీర్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నాం నడానికి ఇటీవల నిరసనలే ప్రబల సాక్ష్యాలన్నారు. కనీసం ప్రాథమిక ఆధారా ల్లేకుండా జాతీయ స్థాయి సీనియర్ నాయకుడు చంద్రబాబును జైల్లో పెట్టడా న్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారని కాలవ పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రపంచ వ్యాప్తంగాపెల్లుబుకుతున్న నిరసనలను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.